# వేగం కంటే ప్రాణం ముఖ్యం

**కావలి( మీతీర్పు ):**
రోడ్డుపై బైక్ నడుపుతున్నప్పుడు తలపై హెల్మెట్ ఉండటం కేవలం ట్రాఫిక్ నిబంధన కాదు.. ఇంటి వద్ద ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులకు ఇచ్చే భరోసా. అందుకే ద్విచక్ర వాహనదారులు ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కావలి వన్‌టౌన్ సీఐ రంగనాథ్ గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు మంగళవారం కావలి పట్టణంలో వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ కేంద్రం నుంచి ప్రారంభమైన ర్యాలీ శివాజీ విగ్రహం వరకు కొనసాగింది. రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఒక్క క్షణంలో పరిస్థితులు తారుమారవుతాయని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తలకు గాయాలు ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందన్నారు. హెల్మెట్ చలానా నుంచి తప్పించుకోవడానికి ధరించేది కాదని.. ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని స్పష్టం చేశారు.

"ఇంట్లో మన కోసం ఎదురుచూస్తున్న వారి కోసం అయినా హెల్మెట్ ధరించాలి" అని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేసులతో పాటు జరిమానాలు కూడా విధిస్తామని తెలిపారు. రోడ్డుపై ప్రతి ప్రయాణం ఒక కుటుంబం ఆశతో ముడిపడి ఉంటుందని.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుమన్, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




RNI APTEL/26/A4265

NEWS

# మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 17 | సంపాదకులు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ | 18 సెప్టెంబర్ 2026 - 24 సెప్టెంబర్ 2026 | పేజీలు 08 | వెల రూ. 5.00

# పరిణితి చెందిన రాజకీయ

# నాయకుడు నారా లోకేష్



- మంత్రి నారా లోకేష్ చూపు ఆంధ్రరాష్ట్ర ప్రజల వైపు
- ఆంధ్రప్రదేశ్ ప్రజలకు దిక్సుచిగా లోకేష్
- టెక్నాలజీ కడుపులో టెక్నాలజీ పుట్టింది
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల నోటా మంత్రి నారా లోకేష్ మాట
- మంగళగిరిని మహా నగరంగా అభివృద్ధి చేస్తున్న లోకేష్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశా దీపం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు, రాబోయే కాలానికి కాబోయే ముఖ్యమంత్రి, యువనేత, మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఆత్మీయ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజకీయంగా పరిణితి చెందారు అన్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల వ్యాఖ్య. సింహం కడుపులో సింహం పుట్టినట్లు గా టెక్నాలజీ కలిగిన నాయకుడు కడుపులో టెక్నాలజీ పుట్టింది. తండ్రి బాటలో నడుస్తూ, తండ్రి దగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలో నేర్చుకుంటూ, తనకంటే వయస్సులో పెద్దవారిని గౌరవం ఇస్తూ, పెద్దవారి చేత సైతం నీకు సలాం యువనేత అనిపించుకుంటూ ముందుకు సాగుతూ..... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న యువనేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు నారా లోకేష్ గురించి,మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మంచి పనులు గురించి ప్రజల దృష్టికి తీసుకుని వస్తూ...... ఈ వారం ప్రజల జాతీయ వార పత్రిక మీ మీతీర్పు లో ప్రత్యేక కథనం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం ప్రత్యేకంగా......

2

# ప్రజలే ప్రాణంగా.....

# ప్రజాసేవే పరమావధిగా

# ప్రజలకు ప్రాణం ఇచ్చే నాయకుడు కామిరెడ్డి రాజారెడ్డి



ప్రజలే ఊపిరిగా, ప్రజాసేవే ప్రాణంగా, ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్నారు,సూళ్లూరుపేట నియోజకవర్గ వైస్సార్సీపీ అగ్రనేత,సూళ్లూరుపేట నియోజకవర్గ అభిమాన నాయకుడు, సూళ్లూరుపేట నియోజకవర్గ నిరుపేద ప్రజల ఆశాజ్యోతి, అన్నా అంటే అండగా వుండే నాయకుడు, నాయుడుపేట పట్టణ యువతకు ఆదర్శం కామిరెడ్డి రాజారెడ్డి. ఆత్మీయతకు చిరునామా గా నిలుస్తూ, విశ్వాసం కు ప్రతిరూపం వుంటూ ముందుకు సాగుతున్నారు కామిరెడ్డి రాజారెడ్డి. ఇచ్చిన మాటకు కట్టుబాటుగా వుండే తత్వం కామిరెడ్డి రాజారెడ్డి సొంతం. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజల మనసును గెలుచుకున్న నాయకుడు రాజన్న.ఈ వారం సూళ్లూరుపేట నియోజకవర్గ వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి గురించి ప్రత్యేక కథనం మీ అభిమాన జాతీయ వార పత్రిక మీ మీతీర్పు లో రాజన్న అభిమానులు కోసం.....

**ఇచ్చిన మాటకు కట్టుబడే తత్వం కామిరెడ్డి రాజారెడ్డి సొంతం**

- తమ్ముడా అనే పిలుపుతో యువత గుండెల్లో గూడు కట్టుకున్న రాజన్న
- రాజన్న అంటే ఆత్మీయత.. రాజన్న అంటే అనురాగం
- సూళ్లూరుపేట నియోజకవర్గంలో విలువలు కలిగిన నాయకుడు కామిరెడ్డి రాజారెడ్డి
- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కామిరెడ్డి చూపు నాయుడుపేట మున్సిపాలిటీ వైపు
- ఎదురులేని తిరుగులేని నాయకుడు కామిరెడ్డి రాజారెడ్డి
- రాజకీయ వ్యూహాలను రచించడంలో కామిరెడ్డి దిట్ట

**ఎడిటర్ (మీతీర్పు):**
సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయ ప్రస్థానంలో ప్రజల అభిమానాన్ని గెలుచుకుని తనదైన శైలిలో ముందుకు సాగుతున్నా ప్రజా నాయకుడు కామిరెడ్డి రాజారెడ్డి. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలతో కులమతాలకు సంబంధం లేకుండా అక్క బావ, అన్నా, చెల్లమ్మ, తమ్ముడా, వదిన, మరదాల అంటూ వరసలు పెట్టి వారిని పిలిచి వారితో ఐక్యమై, వారితో మేమేకమై ,సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు ఆత్మీయత పంచుతూ, ఆత్మీయతను ఆయుధంగా చేసుకుని,తనను నమ్ముకున్న వారికి అండగా వుంటూ సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజల్లో నమ్మకాన్ని బలంగా మలుచుకుంటూ, కష్టపడి, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నాయకుడిగా కామిరెడ్డి రాజారెడ్డిని అభివర్ణిస్తున్నారు సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు.కామిరెడ్డి రాజారెడ్డి మాట ఇస్తే వెనకడుగు వేయని తత్వం కామిరెడ్డి రాజారెడ్డి సొంతం. తనను నమ్ముకున్న వారి కోసం కడదాకా నిలుబడుతారు కామిరెడ్డి..మనస్సు విప్పి పలకరించే గుణం,ఆప్యాయత, ప్రజల కష్టాల్లో ఆలకించి తక్షణం స్పందించే లక్షణం ఇవే రాజన్న వ్యక్తిత్వానికి ప్రతిబింబాలు. రాజకీయాల్లో పదవులు మారవచ్చు,పరిస్థితులు మారవచ్చు,కానీ ప్రజలతో ఏర్పడిన ఆత్మీయ అనుబంధం చిరస్థాయిగా నిలవాలనే లక్ష్యంతో రాజన్న రాజకీయాలు చేస్తారు తప్ప ఏనాడు తన స్వలాభం కోసం రాజకీయాలు చేయలేదు రాజన్న.తనకు వున్న దాంట్లో పది మంది నిరుపేదలకు సహాయం చేయడం రాజన్న దిన చర్య.

8లో..

# పరిణితి చెందిన రాజకీయ నాయకుడు నారా లోకేష్



**ఎడిటర్ (మీతీర్పు):** మంత్రి నారా లోకేష్ ను గత ప్రభుత్వం లో హేళన గా మాట్లాడారు. నీకు ఏమి తెలియదు అంటూ అసభ్యకరంగా మాట్లాడారు.చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకోకుండా, స్వయం కృషితో ఏమి తెలియని నియోజకవర్గంలో కలియతిరిగి, ప్రజలతో మమేకం అయ్యి, ప్రజల వద్దకు వెళ్లి, ప్రజలు బాధలు విని, ప్రజల బాధలను తన బాధలుగా భుజాన వేసుకుని,మంగళగిరి ప్రజల మనసుల్లో సుస్థిరమయిన స్తానం సంపాదించి, ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీ సాధించి మంగళగిరి లో ఘనమైన విజయం సాధించి, రాష్ట్ర ప్రజలు మంగళగిరి వైపు చూసేలా చేశారు, మంగళగిరి ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. తన తండ్రి పోటీ చేస్తున్న స్థానం లో పోటీ చేసి గెలిచే అవకాశం వున్న వద్దు వద్దు నేను మంగళగిరి లొనే పోటీ చేసి గెలుస్తా అని కుండబద్దలు కొట్టినట్లు చెప్పి మంగళగిరి కోటను బద్దలు కొట్టారు మంత్రి నారా లోకేష్. తాత ముఖ్యమంత్రి తండ్రి ముఖ్యమంత్రి ఇంక మనవడు కాదా ఎలా అయినా చేసే అవకాశం వున్న.... తన తాతకు,తన తండ్రికి ఎక్కడ చెడ్డపేరు తీసుకుని రాకుండా, పరిణితి చెందిన రాజకీయ నాయకుడు లాగా చాలా జాగ్రత్తగా, ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం తపన పడుతున్నాడు యువనేత నారా లోకేష్.తన తండ్రి 16 గంటలు రాష్టం కోసం కష్టపడుతూ వుంటే యువనేత నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం 18 గంటల పాటు కష్టపడుతూ వున్నారు. వాస్తవానికి నారా కుటుంబం కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు రుణపడి ఉండాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు అన్నది అక్షర సత్యం. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ నిరంతరం అభివృద్ధి అభివృద్ధి సంక్షేమం సంక్షేమం అంటున్నారు తప్ప వాళ్ళ ఆరోగ్యం సైతం లెక్కచేయకుండా శ్రమిస్తున్నారు.2024 తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ,ఈ అభివృద్ధి లో మంత్రి నారా లోకేష్ పాత్ర ప్రత్యేకం.మాట ఇస్తే వెంటనే ఆలస్యం చేయకుండా అమలు చేస్తున్నారు మంత్రి నారా లోకేష్. మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి గా విద్యార్థులకు విశేషమైన సేవలు అందిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ చొరవ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. మంత్రి చొరవ తో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. లోకేష్ పాదయాత్ర సమయంలో తన కంటితో చూసిన సమస్యలు అన్నింటికీ పరిష్కారం చేశారు. ప్రతి గ్రామం, ప్రతి పట్టణం, ప్రతి నగరం లోకేష్ చొరవ తో కళకళలాడుతూ వుంది.తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలకు మంత్రి నారా లోకేష్ ప్రాధాన్యత ఇస్తున్నారు. కార్యకర్తలను తన గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారు మంత్రి నారా లోకేష్. మంత్రి నారా లోకేష్ చూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వైపు గా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న మంచి పనులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ చేస్తున్న మంచి పనులు వల్ల ప్రతిపక్ష నేతలకు నిద్రపట్టడం లేదు.ప్రతిపక్ష నేతలకు రాత్రిపూట కల్లో సైతం నారా లోకేష్ కనపడడం విశేషం. మంత్రి నారా లోకేష్ రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఆశిస్తున్నారు.



# గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ భద్రతా చర్యలు

**నిఘా నీడలో నిమజ్జన శోభాయాత్రకు**

**ఏర్పాట్లు: రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**

**రామగుండం :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పెద్దపల్లి జోన్ పరిధిలో ఏసీపీలు- 04, సీఐ/ఆర్ ఐ లు-15, ఎస్ఐ/ఆర్ఎస్ఐలు - 25, ఏఎస్సై,/హెడ్ కానిస్టేబుళ్లు-26, పోలీస్ కాని స్టేబుల్-81, మహిళా కానిస్టేబుళ్లు-14, హోంగార్డ్స్-30... ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది -25.

మంచిర్యాల జోన్ పరిధిలో ఏసీపీలు- 03 , సీఐ/ఆర్ ఐ లు-11, ఎస్ఐ/ఆర్ఎస్ఐలు -26.., ఏఎస్సై,/హెడ్ కానిస్టేబుళ్లు-67, పోలీస్ కాని స్టేబుల్-90, మహిళా కానిస్టేబుళ్లు-17, హోంగార్డ్స్-.30, స్పెషల్ పార్టీ సిబ్బంది,10 మంది,

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఏసీపీలు 07 , సీఐ/ఆర్ ఐ లు-26, ఎస్ఐ/ఆర్ఎస్ఐలు -51.., ఏఎస్సై,/హెడ్ కానిస్టేబుళ్లు-93, పోలీస్ కాని స్టేబుల్-171 , మహిళా కానిస్టేబుళ్లు-31.. , హోంగార్డ్స్-.50, స్పెషల్ పార్టీ సిబ్బంది.35 , ఎన్ ఎస్,ఎస్, ఎన్ సీసీ క్యాడెట్లు-.,ఎస్అండ్ పీసీ సిబ్బంది తో కలిపి సుమారు 500 మంది తో మందితో పాటు ఎన్ఎస్ఎస్,ఎన్సీసీ క్యాడెట్లు, ఎస్అండ్పీసీ సిబ్బంది తదితరులతో కలిపి సుమారు 500 మంది సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 5,189 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.ఇందులో పెద్దపల్లి జోన్ పరిధిలో 2,659, మంచిర్యాల జోన్ పరిధిలో 2,530 వినాయక విగ్రహాలు ఉన్నాయి.

పెద్దపల్లి జోన్ పరిధిలో 36 నిమజ్జన ప్రదేశాలను ఏర్పాటు చేశారు. గోదావరి బ్రిడ్జి, గోలివాడ,మంథని గోదావరి ప్రాంతాలు, పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు,మినీ ట్యాంక్ బండ్,సుల్తానాబాద్ చెరువు, హుస్సేన్మియా వాగు,మానేరు వాగు తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహించనున్నారు.?? మంచిర్యాల జోన్ పరిధిలో 41 నిమజ్జన ప్రదేశాలను ఏర్పాటు చేశారు. గోదావరి బ్రిడ్జి, గూడెం బ్రిడ్జి, గోదావరి పుష్కర ఘాట్,లక్షెట్టిపేట, గౌతమేశ్వర టెంపుల్, మంచిర్యాల,ఇంటెక్ వెల్,సీతారాంపల్లి, గోదావరి ప్రవాహ ప్రాంతాలు,బెల్లంపల్లి పోచమ్మ చెరువు, చెన్నూరు పెద్దచెరువు, సాలిగాం ప్రాజెక్టు, సల్వాల వాగు తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహించనున్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారు. ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు,ఫ్లడ్ లైట్లు,క్రేన్లు, ప్లాట్‌ఫారాలు, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నారు.

అన్ని నిమజ్జన ప్రాంతాలను సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నారు.నిమజ్జన శోభాయాత్రను డ్రోన్ కెమెరాలతో కూడా పర్యవేక్షిస్తారు. ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడినా, శోభాయాత్రలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగినా వెంటనే చర్యలు తీసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

గణేష్ ఉత్సవ కమిటీలు వీలైనంత త్వరగా పూజా కార్యక్రమాలను ముగించి,వెలుతురు ఉన్న సమయంలోనే విగ్రహాలను జాగ్రత్తగా నిమజ్జన ప్రదేశాలకు తరలించాలని సీపీ సూచించారు. శోభాయాత్రలో చిన్నారులు, మహిళలు పాల్గొన్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ట్రాక్టర్లు,లారీలు,ఇతర వాహనాలపై ప్రయాణించే చిన్నారులు ప్రమాదాలకు గురికాకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలను ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని సీపీ కోరారు.

నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా డీజేలు వినియోగించడం, బాణాసంచా కాల్చడం నిషేధం అని తెలిపారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ముగించుకుని నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమం మతసామరస్యానికి ప్రతీకగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.

# మోదీకి ఆశీర్వాద దీపం



ఆశీర్వాద దీపం వెలిగిస్తున్న ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి

**కావలి (మీ తీర్పు) :** దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా కావలిలో ఆత్మీయతతో కూడిన వేడుకలు గురువారం ఎమ్మెల్యే డివి.కృష్ణారెడ్డి నివాసంలో ప్రత్యేకంగా 'ఆశీర్వాద్ కా దియా' (ఆశీర్వాద దీపం) వెలిగించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందన్నారు. దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయని పేర్కొన్నారు. భారత్ మరింత అభివృద్ధి సాధించి ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలవాలని, ప్రధాని నరేంద్ర మోదీకి సంపూర్ణ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, మరింత శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం అందిస్తున్నారని తెలిపారు. దేశ ప్రగతికి వెలుగులు పంచే దీపంలా ప్రధాని నరేంద్ర మోదీ సేవలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే మోడీ కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలు-రైతుల పక్షాన పోరాటమే : వైకాపా లక్ష్యం



మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసానికి వచ్చిన మాజీ మంత్రి శైలజానాథ్, ఎంపీ, అనంత వెంకట్రామిరెడ్డిలు

**కావలి (మీతీర్పు ):**

ప్రజల సమస్యలు రైతుల సాగునీటి సమస్యలపై పోరాటమే వైకాపా లక్ష్యం అని మాజీ మంత్రి శైలజానాథ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎంపీ, అనంతపురం జిల్లా వైకాపా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డిలు కలసి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసానికి శుక్రవారంవచ్చారు. ఈ సందర్భంగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం కావలి నియోజకవర్గానికి చెందిన వైకాపా నాయకులు, వార్డు ఇన్‌చార్జిలను వారికి పరిచయం చేశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారం కోసం వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ వారి పక్షాన నిలిచి పోరాటం చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తోందని తెలిపారు. తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారం కోసం ప్రజల తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ నాయకులు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో క్షేత్రస్థాయి భూ సమస్యల పరిశీలన : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ఉప్పట్ల కేసారం ప్రభుత్వ భూమి రికార్డులను పరిశీలించిన తర్వాతే తగు నిర్ణయం తీసుకుంటాం**

**రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సింగరేణి భూ సేకరణ పై నిర్ణయం**

**పెద్దపల్లి :**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యటించి క్షేత్రస్థాయి భూ సమస్యలను పరిశీలించారు.మంగళవారం రామగిరి మండలంలోని ఉప్పట్ల కేసరం గ్రామంలోని భూములను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. అనంతరం రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు తో కలిసి భూ నిర్వాసితులతో సమావేశమై వారితో మాట్లాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఉప్పట్ల కేసారం సర్వే నంబర్ 35 లోని ప్రభుత్వ భూమి స్థలాన్ని పరిశీలించామని, ప్రభుత్వ భూమికి సంబంధించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

బుధవారం పేటకు సంబంధించి సింగరేణి సంస్థ భూసేకరణలో భాగంగా ప్రాజెక్ట్ రిపోర్టు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల అభ్యంతరాలు, వారి అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాతే భూ సేకరణ పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ఈ పర్యటనలో డిసిపి రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, తహసిల్దార్ సుమన్,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా క్షేత్రస్థాయి బలోపేతానికి కార్యాచరణ




సమావేశంలో మాట్లాడుతున్న గుత్తికొండ కిషోర్

**కావలి (మీ తీర్పు ):**

పురపాలక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం కావడానికి ఎమ్మెల్యే డీవీ.కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ఇన్‌చార్జులు, క్లస్టర్, కో-క్లస్టర్ ఇన్‌చార్జులతో శుక్రవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా తెదేపా పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, సంక్షేమ పథకాల అమలు, రాబోయే పురపాలక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి వార్డులో ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.పురపాలక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వార్డు, క్లస్టర్, కో-క్లస్టర్ స్థాయిల్లో పార్టీని పటిష్టం చేయాలని నిర్ణయించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కుటుంబంతో మంచి సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రెయినేజీల నిర్వహణ, వీధిదీపాల సమస్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. అన్ని వార్డుల్లో పరిశుభ్రమైన తాగునీరు క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని సూచించారు. డ్రెయినేజీల శుభ్రత, శానిటైజేషన్‌ను నిరంతరం చేపట్టడంతో పాటు పనిచేయని వీధిదీపాలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, సీనియర్ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, పట్టణ కమిటీ నాయకులు, వార్డు ఇన్‌చార్జులు, క్లస్టర్, కో-క్లస్టర్ ఇన్‌చార్జులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గణనాథులు







**కావలి (మీతీర్పు ):** వినాయక చవితి పండుగ పురస్కరించుకొని పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాథులు ప్రతిమలను గంగమ్మ ఒడికి శుక్రవారం చేరాయి . పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వినాయకుడి ప్రసాదంగా భావించే లడ్డూకు ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. పలు మండపాల వద్ద నిర్వహించిన లడ్డూ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డూను దక్కించుకునేందుకు పోటీపడి వేలం పాడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లడ్డూ తమ ఇంటికి వస్తే శుభం కలుగుతుందని, వినాయకుడి ఆశీస్సులు లభిస్తాయని భక్తులు విశ్వసించారు. అనంతరం చిన్నా పెద్దా తేడా లేకుండా యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుని ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. డప్పులు, మేళతాళాల మధ్య భక్తులు నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. గణనాథుని ప్రతిమలను వాహనాలపై ఉంచి పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ఊరేగించారు. అడుగడుగునా భక్తులు హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. యువత బాణసంచా కాలుస్తూ, చిన్నారులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ నిమజ్జన యాత్రలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని తుమ్మలపెంట, కొత్త సత్రం గ్రామాల వద్ద ఉన్న సముద్రతీరానికి గణనాథులను తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా అంటూ భక్తులు నినాదాలు చేస్తూ గణనాథుని నిమజ్జన కార్యక్రమం చేశారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు, సంబంధిత అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



RNI APTEL/26/A4265

మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

# ఆలయాల వద్ద..బిర్యానీ దుకాణాలు వద్దు



**ప్రజల విశ్వాసం.. సాంప్రదాయాలతో నిత్యం పూజలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉన్న పవిత్ర ప్రదేశాల వద్ద మద్యం, మాంసాహార, బిర్యానీ దుకాణాలు నిర్వహించటం భక్తుల విశ్వాసాలకు భంగం కలిగించేలా కావలి పట్టణంలోని గీతా మందిరం వద్ద బిర్యానీ షాపుల నిర్వహణ పై ఆ ప్రాంతపు ప్రజలు నిరసన వ్యక్తం చేసిన పరిస్థితి శుక్రవారం చోటుచేసుకుంది.**

**కావలి (మీతీర్పు) :**

కావలి పట్టణంలోని రైల్వే రోడ్డు గీతా మందిరానికి ఉదయం నుంచి ఆలయాలకు వచ్చే భక్తులు పూజలు, దర్శనాలతో ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కోరుకుంటుంటే.. ఆలయాల సమీపంలోనే మాంసాహార వంటకాల వాసనలు, బిర్యానీ విక్రయాలు నిర్వహించడం ప్రజలకు ఇబ్బందికరంగా ఉండడంతో స్థానికులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. పూజకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకూడదు, ఆలయానికి వచ్చే మహిళలు, వృద్ధులు, చిన్నారులు మాంసాహార వాసనతో ఇబ్బంది పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రమైన, ప్రశాంతమైన వాతావరణం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బిర్యానీ పాయింట్లను అక్కడి నుంచి తొలగించి ప్రత్యామ్నాయ ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా బిర్యానీ పాయింట్ల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు, నిబంధనలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరారు. ఆలయ పరిసరాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే విషయంలో నిబంధనలు ఏమైనా ఉల్లంఘించారా అనే అంశంపై అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గీతా మందిరం భక్తులు, స్థానిక వార్డు ప్రజలు తమ సమస్యను వార్డు నాయకుల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి గాదంశెట్టి వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే ఆలయ కమిటీ నిర్వాహకులు, మహిళలు, వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. భక్తులు, స్థానిక ప్రజల ఇబ్బందులను పరిష్కరించేందుకు స్పందించిన ఎమ్మెల్యేకు గీతా మందిరం భక్తులు, వార్డు ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు కూడా సమస్యను పరిశీలించి, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా, స్థానిక వ్యాపారుల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

# చేయూతనివ్వండి- ప్రాణాలు కాపాడండి



**కావలి (మీతీర్పు):**

ప్రమాదం చూసి పక్కకు తప్పుకోవద్దు..

రక్తపు మడుగులో ఉన్న బాధితుడిని చూస్తూ వెళ్లిపోవద్దు..

చేయూతనిచ్చి ప్రాణాలు కాపాడాలని కావలి ఆర్టీవో మురళీధర్ తెలిపారు. కావలి మండల పరిధిలోని రుద్రకోట ప్రాంతీయ రవాణా అధికారి కార్యాలయం నందు రహ్-వీర్' పథకంపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రమాదం జరిగింది.. రక్తపు మడుగులో ఓ మనిషి ప్రాణాలతో పోరాడుతున్నా చుట్టు జనం ఉన్నా ఎవరూ ముందుకు రాకపోవడం బాధాకరంగా ఉందన్నారు. కొందరు సెల్‌ఫోన్లలో వీడియోలు తీస్తూ ఉండిపోతు,మరికొందరు తమకెందుకులే అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోతున్నారన్నారు. కానీ ఆ సమయంలో ఒక్క వ్యక్తి ముందుకు వచ్చి బాధితుడిని సకాలంలో ఆసుపత్రికి చేరిస్తే.. ఓ నిండు ప్రాణం నిలబడటమే కాదు.. ఓ కుటుంబం అనాథ కాకుండా కాపాడిన వారవుతారన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే 'రహ్-వీర్'లకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తోంది. ప్రమాద బాధితుడిని సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన అర్హుడికి రూ.25 వేల ఆర్థిక ప్రోత్సాహకంతో పాటు ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. జాతీయ స్థాయిలోనూ గౌరవం

ప్రమాద సమయంలో మానవత్వంతో స్పందించి ప్రాణాలను కాపాడిన వారిలో నుంచి జాతీయ స్థాయిలో ప్రతి ఏడాది 10 మంది 'రహ్-వీర్'లను ఎంపిక చేసి, ఒక్కొక్కరికి రూ.లక్ష నగదు, సర్టిఫికేట్, ట్రోఫీ అందజేస్తారని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ అధికారి ఆర్.సుందర్ రావు, అసిస్టెంట్ మోటర్ వెహికల్ అధికారి లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి కుంబాభిషేకానికి మంత్రి ఆనం ను ఆహ్వానించిన ఎమ్మెల్యే



**మంత్రి కి ఆహ్వానాన్ని అందించిన ఎమ్మెల్యే దీవి కృష్ణారెడ్డి**

**కావలి (మీ తీర్పు ) :**

బోగోలు మండలంలోని కొండ బిట్రగుంట పై కొలువైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి సన్నిధి కుంభాభిషేక మహోత్సవానికి రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కావలి ఎమ్మెల్యే డీవీ.కృష్ణారెడ్డి ,కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్, అధికారులు, ప్రధాన అర్చకులతో కలిసి మంత్రికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి నెల్లూరులోని ఆయన నివాసంలో ఆదివారం ఆహ్వానం పలికారు.

ప్రస్తుతం ఆలయంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టనున్న వివిధ ఆధ్యాత్మిక, సంక్షేమ కార్యక్రమాలను మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. ఫిబ్రవరిలో జరగనున్న కుంభాభిషేక మహోత్సవాన్ని భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక వేడుకగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) రాధాకృష్ణ, దేవస్థాన చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులపై అవగాహనతోనే సమాజానికి వెలుగు

## అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నించాలి.. బాధితులకు అండగా నిలవాలిలి : జాతీయ చైర్మన్ పిలుపు



**కావలి (మీతీర్పు):** సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా మౌనంగా ఉండకుండా.. బాధితుల తరఫున నిలబడి న్యాయం కోసం పోరాడాలని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్ కాసల కోనయ్య పిలుపునిచ్చారు. మానవ హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడం ద్వారా రేపటి తరానికి మెరుగైన సమాజాన్ని అందించవచ్చని తెలిపారు. తిరుపతిలోని మహిళా ప్రాంగణ భవన సముదాయంలో ఆదివారం ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా చైర్మన్ నాగరాజు, ఉపాధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాసల కోనయ్య మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణకు 1948లో మానవ హక్కుల ప్రకటన వెలువడిందని, భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణకు 1993లో మానవ హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. చట్టాలు ఉన్నప్పటికీ వాటిపై ప్రజలకు అవగాహన లేకపోతే హక్కుల పరిరక్షణ సాధ్యం కాదన్నారు.

అనాథలు, అభాగ్యులు, ఆదరణకు నోచుకోని వారు, అణగారిన వర్గాలకు అండగా నిలవడమే సంఘం ప్రధాన లక్ష్యమని చెప్పారు. బాధలో ఉన్న వ్యక్తికి ఒక మాట ధైర్యం చెప్పడం, అన్యాయానికి గురైన వారికి న్యాయం కోసం అండగా నిలవడం కూడా మానవత్వంలో భాగమేనన్నారు.

మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టేందుకు సంఘం ఒక రక్షణ వలయంగా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హక్కుల కోసం పోరాడే వారితోపాటు సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యులుగా చేరి మానవ హక్కుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

"మన హక్కులను తెలుసుకోవడం మాత్రమే కాదు.. ఇతరుల హక్కులను కాపాడేందుకు ముందుకు రావడమే నిజమైన మానవత్వం అన్నారు. అనంతరం సంస్థలో చురుకుగా పనిచేసిన సభ్యులకు సన్మానం చేసి జ్ఞాపకాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కాసల సాయి శశిధర్, యువజన విభాగ జాతీయ చైర్మన్, ప్రత్తిపాటి సురేష్ కుమార్,జాతీయ ప్రధాన కార్యదర్శి, కొండేటి ఆంజనేయులు నేషనల్ డైరెక్టర్, తిరుపతి జిల్లా పరిపాలనధికారి కళ్యాణ్ సాయి, చంద్ర శేఖర్ రెడ్డి, ఏపీ, తెలంగాణ, న్యాయ విభాగ సలహాదారుడు, దక్షిణాంధ్ర రీజనల్ చైర్మన్ అబ్దుల్ అలీమ్, నెల్లూరు జిల్లా చైర్మన్ గొట్టిపాటి అంకపు నాయుడు, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ పలు జిల్లాల నుంచి వచ్చిన చైర్మన్లు,సభ్యులు పాల్గొన్నారు.

# ఐక్యతే బలం.. వ్యాపారమే ఆర్యవైశ్యుల జీవనాధారం: మాజీ ఎంపీ,టీజీ. వెంకటేష్.



**మాట్లాడుతున్న మాజీ ఎంపీ టిజీ.వెంకటేష్**

**కావలి( మీ తీర్పు ):** ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ముందుకు సాగుతూ వ్యాపార రంగంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకోవాలని మాజీ ఎంపీ, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్ టీజీ. వెంకటేష్ పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం కావలి పట్టణంలోని బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణ మండపంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్ పీజీ, వెంకటేష్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే డీవీ.కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం కేవలం ఆర్థిక లావాదేవీ కాదని.. అది ఆర్యవైశ్యుల జీవనంతో ముడిపడిన అంశమని ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్యులకు వ్యాపారం తల్లి లాంటిది. వ్యాపారాన్ని మరిచిపోవడం అంటే తల్లిని మరిచి పోయినట్లే అని అన్నారు. వ్యాపార రంగంలో అనుభవజ్ఞుల సలహాలు తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. తాము ఎదగడంతో పాటు తమ వ్యాపారాల ద్వారా ఎంతోమందికి జీవనోపాధి కల్పించేలా కృషి చేయాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నెల్లూరు జిల్లా రూరల్ గౌరవ అధ్యక్షులు తట్టవర్తి రమేష్,జిల్లా అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్త, ప్రధాన కార్యదర్శి పివి. సునీల్ కుమార్, కోశాధికారి మాలకొండయ్య, నూతన కమిటీ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

నూతన బాధ్యతలు స్వీకరించిన వారు సంఘ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి, సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య శ్రేష్ఠి, కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు శ్రేష్ఠి, ఆర్యవైశ్య నేత టంగుటూరి రామకృష్ణ, నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ తీర్పు

## ఉపాధి బాటలో అడుగులు.. అభివృద్ధి వైపు పరుగులు




**మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీవీ. కృష్ణారెడ్డి**

కావలి (మీ తీర్పు ):

ఒకప్పుడు ఉపాధి కోసం ఇతర ప్రాంతాల వైపు చూస్తున్న కావలి యువతకు స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయని ఎమ్మెల్యే డీవీ.కృష్ణారెడ్డి తెలిపారు. కావలి తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్లనుందని, యువతకు వేల సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

కావలిని పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేసి కనకపట్నం దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. జనవరిలో బీపీసీఎల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనున్నట్లు, అనేమడుగు గ్రామ ప్రాంతంలో సుమారు 1,000 ఎకరాల్లో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటుతో దాదాపు 15 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు.

పట్టణంలో రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు, పార్కుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అమృత్-2 పథకం కింద రూ.40 కోట్లు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. కావలి చెరువుకు సోమశిల నీటిని తీసుకువచ్చి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు.

ఏడేళ్ల తర్వాత కావలి మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలు అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు. 44 వార్డుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో వచ్చే హామీలు, ప్రచారాలను ప్రజలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, సీనియర్ నాయకులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబునాయుడు, పొట్లూరి శ్రీనివాసులు, దావులూరు దేవకుమార్, ఆవుల రామకృష్ణ, మాలపాటి నాగేశ్వరరావు, ఏగూరు చంద్రశేఖర్, తట్టవర్తి వాసు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తికావస్తున్న బస్సు డిపో పనులు..

**దసరా వరకు ఆర్టీసీ బస్సు డిపో ప్రారంభం..**

**నాణ్యత ప్రమాణాలతో డిపో పనులు చేపట్టాలి..**

**రాష్ట ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..**

పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రూ. 8 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆర్టీసీ డిపో పనులను మంగళవారం రోజున ఆర్టీసీ అధికారులు మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..

ముందుగా పెద్దపల్లి, పట్టణ కేంద్రం లో ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు మంగళవారం రోజున పలు వినాయక మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది..

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు మాట్లాడుతూ..

పెద్దపల్లి చిరకాల స్వప్నం అయినటువంటి పెద్దపల్లి బస్సు డిపోను రూ.8 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం చేత మంజూరు చేయించుకోవడం జరిగిందని ఆ బస్సు డిపో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. డిపో నిర్మాణ పనులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో జరుగుతున్నాయని దసరా నాటికి దేవి నవరాత్రుల్లో బస్సు డిపో ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. డిపోలో మిగిలి ఉన్న పనులు త్వరగా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు సింగిల్ విండో చైర్మన్ మరియు ఆర్టీసీ అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో పలు వార్డుల్లో ఘనంగా గణేష్ ఉత్సవాలు..

**వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్..**

(మదర్ న్యూస్ పెద్దపల్లి ప్రతినిధి)వెన్నంపల్లి శ్రీనివాస్;

పెద్దపల్లి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. పట్టణంలోని వివిధ వార్డుల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేసి నిర్వాహకులు ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గణేష్ మండపాల వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం గణేష్ ఉత్సవ నిర్వాహకులు, స్థానిక భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరిలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించేలా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కృపతో పెద్దపల్లి పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని కొలిపాక శ్రీనివాస్ కోరుకున్నారు. ప్రజలంతా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని అన్నారు. అలాగే గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, స్థానికులు, యువత సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. పలు వార్డుల్లోని గణేష్ మండపాలకు కొలిపాక శ్రీనివాస్ చేరుకున్న సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు,స్థానికులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనతో కలిసి భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులతో గణేష్ నవరాత్రి కార్యక్రమాల నిర్వహణపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. ఘనంగా అన్నదాన కార్యక్రమం**

పెద్దపల్లి ప్రతినిధి

పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలోని నిమ్మనపల్లి రోడ్డులో 12వ వార్డు కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం అన్నదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ముత్తారం సర్పంచ్ నల్లగొండ కుమార్తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కరెంట్ కష్టాలు..

**చీకట్లోనే కాలం గడుపుతున్న నివాసితులు.. పాములు, తేళ్ల భయంతో బిక్కుబిక్కుమంటున్న ప్రజలు..**

**విద్యుత్ సరఫరా పునరుద్ధరించి సమస్యను పరిష్కరించాలని అధికారులకు వేడుకోలు**

పెద్దపల్లి

పెద్దపల్లి పట్టణంలోని రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లకు కరెంట్ సక్రమంగా లేకపోవడంతో రాత్రి వేళల్లో చీకట్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో చిన్నపిల్లలు,వృద్ధులు, మహిళలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ఇళ్ల చుట్టూ, ఖాళీ ప్రదేశాల్లో చీకటి అలుముకోవడంతో పాములు, తేళ్లు వంటి విషపూరిత జీవులు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. కరెంట్ లేకపోవడంతో బయటకు వెళ్లాలన్నా, పిల్లలు ఆడుకునే ప్రదేశాలను పరిశీలించాలన్నా భయపడాల్సి వస్తోందని వాపోతున్నారు. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనతో కాలం గడుపుతున్నామని పేర్కొంటున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో పేద,మధ్యతరగతి కుటుంబాలు నివసిస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాలు సక్రమంగా ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ లేకపోవడంతో ఇళ్లలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో కూడా భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు. చీకటి కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చినా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నివాసితులు తెలిపారు. విద్యుత్ సమస్యతో పాటు పరిసరాల్లో సరైన లైటింగ్ లేకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు స్పందించి రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఎందుకు ఏర్పడుతుందో గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని, అవసరమైన చోట వీధి దీపాలను ఏర్పాటు చేసి రాత్రివేళల్లో ప్రజలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "కరెంట్ లేక చీకట్లో భయంతో బతుకుతున్నాం.. పాములు, తేళ్ల నుంచి రక్షణ కల్పించాలి. అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలి" అని రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నివాసితులు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో పాటు పరిసరాల్లో తగిన లైటింగ్, పారిశుధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ సర్కార్..

**విద్యార్థుల భవిష్యత్ కు అండగా రేవంతన్న ప్రభుత్వం..**

**నాణ్యమైన విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ అల్పాహార కార్యక్రమం..**

**ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు హామీ..**

**70 కోట్లతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి..**

**రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..**

సుల్తానాబాద్ :

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...

గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఉదయాన్నే వ్యవసాయ, ఇతర పనులకు వెళ్లిపోతుండటంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించే విషయంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. వారానికి ఆరు రోజుల పాటు ఇడ్లీ- సాంబార్, పూరీ- ఆలూ కుర్మా, దోస, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ- సాంబార్, బోండా తదితర అల్పాహారం తోపాటు పాలు అందిస్తున్నట్లు వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇప్పటివరకు రూ.70 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు తెలిపారు. కాంపౌండ్ వాల్స్, నూతన పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు, భవనాల ఆధునీకరణతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో ప్రైవేట్ పాఠశాలల నుంచి కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, ఇప్పటికే పిల్లర్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఏడాది కాలంలో పనులు పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థు ల హాస్టళ్లను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసి, అందరికీ సమాన విద్య అందించే లా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రానున్న కాలంలో ఓదెలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గర్రెపల్లి పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తుల కోరిక మేరకు ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు అలాగే గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్ మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు ప్రజాప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-సీనియర్ సివిల్ న్యాయమూర్తి యశ్వంత్ సింగ్**

కరీంనగర్ :

రైతులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఎప్పుడూ అండగా ఉంటుందని, సంస్థ ద్వారా లభించే ఉచిత న్యాయ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీ యశ్వంత్ సింగ్ గారు పిలుపునిచ్చారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. శివ కుమార్ గారి అనుమతితో కొత్తపల్లి మండల రైతు వేదికలో మంగళవారం 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా "న్యాయ విజ్ఞాన సదస్సు" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్థికంగా వెనుకబడిన రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు కోర్టు ఖర్చులు భరించలేకపోతే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని, లీగల్ కౌన్సెలింగ్‌ను అందించనున్నట్లు తెలిపారు. సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. పట్టాదారు పాస్‌పుస్తక హక్కు, భూసేకరణ చట్టం ద్వారా తగిన నష్టపరిహారం, పునరావాసం పొందే విధానాన్ని వివరించారు. కౌలు రైతులకు సంక్షేమ పథకాలు, కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా తక్కువ వడ్డీ రుణాలు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వేధింపుల నుండి రక్షణ గురించి అవగాహన కల్పించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో 'ఫసల్ బీమా యోజన' ద్వారా బీమా పరిహారం పొందవచ్చని, నాణ్యత లేని విత్తనాలు, కల్తీ ఎరువులపై వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చి వాతావరణ కాలుష్యాన్ని పెంచవద్దని కోరారు. భూ వివాదాలు, బ్యాంక్ రుణాల సమస్యల పరిష్కారానికి లోక్ అదాలత్‌లను ఆశ్రయించాలని, కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా 'టెలి-లా', యల్.యస్.యం.యస్. (న్యాయ) పోర్టల్ డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, సిహెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. మౌనిక, జిల్లా వ్యవసాయ అధికారి బి. ఛత్రు నాయక్, కొత్తపల్లి మండలం అధికారి కే. సంతోష్ కుమార్, చింతకుంట రైతు సంఘం అధ్యక్షులు శంకరయ్య, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## గుండ్రెడ్డి మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది

**-మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్**

**బాపట్ల :**



పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆలోచన విధానంతో కర్లపాలెం మండలం యాజలి గ్రామ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు అందజేసిన సేవా తత్పరుడు గుండ్రెడ్డి సత్యనారాయణ మరణ వార్త తనను ఎంతగానో దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ ఎమ్మెల్సీ,భారతీయ జనతా పార్టీ జాతీయ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని తనకు మంచి స్నేహితుడిగా ఉన్న వ్యక్తిని కోల్పోవడం తీవ్ర బాధని మిగిల్చిందని అన్నం సతీష్ తెలిపారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నానని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడుని కోరుకున్నట్లు చెప్పారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. అందుబాటులో లేని కారణంగా చరవాణి ద్వారా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసినట్లు చెప్పారు. రేపు ఉదయం సత్యనారాయణ అంత్యక్రియలలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

## కర్లపాలెం 'పొలం పిలుస్తోంది'



**కర్లపాలెం :**

మండలం లోని యాజలి, ఏట్రవారిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్ మాట్లాడుతూ, ఖరీఫ్ లో పంటలు వేసిన రైతులందరూ ఈ నెల 30వ తేదీలోపు తప్పనిసరిగా పంట నమోదుతో పాటు ఈ-కేవైసీ పూర్తిచేసుకోవాలని, అలాగే పంటల బీమా కట్టుకున్న రైతులు కూడా తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని, లేనిపక్షంలో బీమా వర్తించదని స్పష్టం చేశారు. అనంతరం ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ అచ్యుత రాజు ఎల్నినో వర్షాభావ పరిస్థితులను అధిగమించే శాస్త్రీయ పద్ధతులను రైతులకు వివరించారు. వరి సాగులో సమగ్ర ఎరువుల యాజమాన్యం పాటించాలని, మొక్కలు బెట్టను తట్టుకునేందుకు 'పొటాష్' వినియోగం అత్యంత కీలకమని సూచించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నేలను ఎట్టి పరిస్థితుల్లోనూ బీడుగా ఉంచరాదని హెచ్చరించారు. కోస్తా తీర ప్రాంతాల్లో నేలను బీడుగా ఉంచితే, కేశనాళికాకర్షణ ద్వారా తేమ ఆవిరైపోయి భూమి అట్టడుగున ఉండే చౌడు పైకి తేలుతుందని, దీనివల్ల రాబోవు రబీలో పంటల సాగు కష్టమవుతుందని ఆయన శాస్త్రీయంగా వివరించారు. దీనిని నివారించి భూసారం, నేలలోని సూక్ష్మజీవులను వృద్ధి చేయడానికి పచ్చిరొట్ట లేదా ఆరుతడి పంటలు, పీఎండీఎస్ (నవధాన్యాలు) సాగు చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా 80% రాయితీపై మినుము, పెసర, రాగి విత్తనాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీమతి కామాక్షి గారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ మార్పుల వలన వరిలో 'నల్లి' ఆశించే అవకాశం ఎక్కువగా ఉందని, ముఖ్యంగా వరి చిరుపొట్ట దశలో ఉన్నప్పుడు నివారణ చర్యగా ప్రొఫెనోఫాస్ లేదా ప్రొపర్గైట్ వంటి మందులను పిచికారీ చేసి పంటను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు తిరుమలేష్, దుర్గా భవాని మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

## రేపల్లె అందాలు సినిమా షూటింగ్లకు అనుకూలం



**రేపల్లె :**

కృష్ణా నదీ తీరంలో ఉన్న పెనుమూడి ప్రకృతి అందాలు సినిమా షూటింగ్‌లకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని ప్రముఖ సినీ దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. తన సినిమా యూనిట్ తో కలిసి పెనుమూడి కృష్ణా నదిలో పడవపై ప్రయాణించిన ఆయన ఇక్కడి లొకేషన్లను పరిశీలించారు. గతంలో రేపల్లెలోనే 'పండుగాడి ఫోటో స్టూడియో' చిత్రాన్ని తెరకెక్కించిన ఈ దర్శకుడు, తన తాజా చిత్రంలోని కీలక సన్నివేశాలను కూడా ఇక్కడే చిత్రీకరించనున్నట్లు ప్రకటించారు. హీరో హీరోయిన్ల మాంటేజ్ సాంగ్స్, పడవలపై ఛేజింగ్ మరియు ఫైటింగ్ సన్నివేశాలను పెనుమూడి పరిసరాల్లోనే తీయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. సుమారు 5 కోట్ల రూపాయల లోపు బడ్జెట్ తో తీసే చిన్న సినిమాలకు పెనుమూడి ఒక వరప్రసాదం లాంటిదని ఆయన అభివర్ణించారు. పడవల ఖర్చు మినహా మిగతా షూటింగ్ అంతా ఏపీ ప్రభుత్వం ఉచితంగా చేసుకునే అవకాశం కల్పించిందని గుర్తుచేశారు. గోవా, బ్యాంకాక్ లాంటి ప్రాంతాలకు వెళ్లి డబ్బులు వృధా చేసుకునే బదులు, ఇక్కడి సహజ సిద్ధమైన అందాలను వాడుకోవాలని ఆంధ్రాకు చెందిన దర్శక నిర్మాతలకు ఆయన సూచించారు. చిరంజీవి, మహేష్ బాబు వంటి పెద్ద హీరోల సినిమాల్లో కనీసం 10 నుండి 20 శాతం షూటింగ్ ఏపీలో చేస్తే స్థానిక టూరిజం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పెనుమూడితో పాటు ఇసుకపల్లి సంత, నిజాంపట్నం హార్బర్ ప్రాంతాల్లో కూడా తన సినిమా షూటింగ్ జరగనుందని ఆయన పేర్కొన్నారు

# ఎలినినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలి




**బాపట్ల :**

ఎలినినో ప్రభావంతో రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

జిల్లా అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని న్యూ విసి హాల్ లో జరిగింది. ఎలినినో ప్రభావం చూపుతున్న వ్యవసాయశాఖ, వాటి అనుబంధ శాఖలు, పరిశ్రమలు, వాటి అనుబంధ శాఖలు, జల వనరులు ఇలా మొత్తంగా 14 శాఖలపై చర్చ సాగింది.

మనుషులు, జీవాలకు తాగునీరు కొదవ లేకుండా చూడాలని ఇన్చార్జి మంత్రి స్పష్టం చేశారు. జీవాలకు పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు పూర్తిగా నింపాలి, జల వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాలలో బోర్ల ద్వారా నింపే ప్రయత్నం చేయాలన్నారు. పట్టిసీమ నుంచి 46.89 టీఎంసీల నీరు విడుదల చేయగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఎందుకు నింపలేదని ప్రశ్నించారు. ప్రతి ఏటా సెప్టెంబర్ నాటికి 20 టీఎంసీల నీరు జిల్లాకు విడుదల చేస్తుంటే... ప్రస్తుతం 9.85 టీఎంసీలు మాత్రమే విడుదల అయ్యిందన్నారు. దిగువకు నీరు రాని ప్రాంతాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే పంటలు వేసిన రైతులను ఇబ్బందుల పెట్టొద్దు, కొత్తగా వరి, పొగాకు పంటల సాగు తాత్కాలికంగా నిలిపివేయాలని ఇన్చార్జి మంత్రి సూచించారు. ఎలినినో ప్రభావం అధికంగా ఉందనే విషయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ... రైతులను అప్రమత్తం చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యటించాలని, ఇప్పటినుంచి పంటలు వేయకుండా చూడాలన్నారు. ఇప్పటికే పంటలు వేసి ఉంటే వారి పంటలను కాపాడుకోవడానికి యూరియా అదనంగా ఒక బ్యాగ్ ఇచ్చే అంశంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. 100శాతం రాయితీపై ఇచ్చే పామాయిల్ విత్తనాలతో లాభసాటిగా సాగు ఉందన్నారు. వాటి వైపు రైతులు మొగ్గు చూపేలా అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎలినినో ప్రభావం చూపుతున్న ప్రాంతాలలో పిఎండిఎస్ ఇట్లు. వర్షాకాలానికి ముందు పొడి నేలలో విత్తనాలు విత్తే విధానం అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఇందుకొరకు ప్రభుత్వం 39,862 కిట్లను బాపట్ల జిల్లాకు ప్రభుత్వం పంపిణీ చేయగా పూర్తిస్థాయిలో ఎందుకు వినియోగించ లేదని అధికారులను ప్రశ్నించారు. వర్షాలపై ఆధారం లేని ప్రాంతాలలో పంటల సాగుకు ఈ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఆక్వా రంగంపై ఎలినినో ప్రభావం ఎలా ఉంది. వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. పరిశ్రమలు పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించగా, బాపట్ల జిల్లాకు పెట్టుబడుదారులు ఎందుకు రావడం లేదని సంబంధిత అధికారులను నిలదీశారు. పరిశ్రమలు, ఏపిఐఐసి అధికారులు ఆశాజనకంగా పనిచేయడం లేదన్నారు. కొత్తగా పరిశ్రమలు రాకపోతే ఉత్పత్తి రాదు, ఉపాధి అవకాశాలు ఉండవు ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని, సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం రైతులు సాగుచేసిన పంటలను కాపాడుకోవడానికి ఎంత నీరు కావాలి అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జల వనరుల లభ్యత, అవసరతపై స్పష్టంగా పొందుపరిచి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. 60 రోజుల పాటు నీరు విడుదలైతే జల వనరులశాఖ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షణ లోపంతోనే తాగునీటి చెరువులు పూర్తిగా నిండా లేదన్నారు. దిగువకు రాకుండానే నీటి చౌర్యం జరుగుతుంటే పట్టించుకోలేదన్నారు. అవసరమైతే పోలీసులు సహకారం తీసుకోవాలని, పోలీసుల భద్రతతో ట్యాంకులు నిండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మనుషులు, జీవాలకు తాగునీరు సమస్య రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలినినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికతో చర్యలు తీసుకుంటుందన్నారు. అదే క్రమంలో జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. పంటలు వేయకుండానే గడువు ముగుస్తుందంటూ రైతులు బీమా సొమ్ము కట్టారని, సాగు చేయలేకపోయిన రైతులకు ఆ డబ్బులు తిరిగి ఇప్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వానికి వీటిపై స్పష్టంగా నివేదిక పంపాలని కోరారు. ఆక్వా, పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలతో బాపట్ల జిల్లా ఆదాయం గణనీయంగా పెరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రకటించారు. రూ.2,127 కోట్లు ఆదాయంతో రాష్ట్రంలోనే గత ఏడాది 11వ స్థానంలో ఉన్న బాపట్ల జిల్లా ఇప్పుడు రూ.2,200 కోట్లు ఆదాయంతో 8వ స్థానానికి చేరినట్లు ప్రకటించారు. వృద్ధిరేటు పెరగడం వ్యవసాయ, ఆక్వా అనుబంధ రంగాలు, పర్యాటక ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలతో భూముల విలువ పెరిగి రియల్ ఎస్టేట్ ద్వారా ఆదాయం మరింతగా పెరిగిందన్నారు. ఎలినినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టిసారించామన్నారు. 2.49 ఎకరాలలో పంటల సాగు లక్ష్యం కాగా, 68 శాతానికి నమోదయ్యిందన్నారు. ప్రస్తుతం 1,66,160 ఎకరాలలో మాత్రమే పంటల సాగు జరుగుతుందన్నారు. ఆగస్టు నెలలో 161.6 ఎంఎం వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 59 ఎం ఎం వర్షం నమోదయ్యిందన్నారు. సెప్టెంబర్ నెలలో 84 ఎంఎం కురవాల్సి ఉంటే, కేవలం 78% ఎం ఎం వర్షం కురిసిందన్నారు. పశుగ్రాసం విత్తనాలు పంపిణీ చేశామని, కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఎలినినో తో 15 మండలాలు ఇబ్బందులు పడుతున్నాయని, కరవు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి నివేదిక పంపామని కలెక్టర్ తెలిపారు. 13 ఎస్ఎస్ ట్యాంకులులో తక్కువగా నీరు ఉందని, బోర్ బావులతో వాటిని నింపే నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు సమస్య రాకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. కొత్తగా జిల్లా పరిషత్ బాపట్ల జిల్లాకు రానుందని, ఈనెల 25వ తేదీన జిల్లా పరిషత్ కార్యాలయం ప్రారంభిస్తామన్నారు. ఇందు కొరకు ఉద్యోగుల నియామకాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఎన్నికల తదుపరి జడ్పీ చైర్మన్ రానున్నారని వివరించారు. సముద్రంపై వేడిగాలులు పెరిగి మత్స్య సంపద ఉత్పత్తి తగ్గుతోందని కలెక్టర్ చెప్పారు. ఈ నెలలో తాగునీటి అవసరాల కోసం విడుదల చేసిన నీరు జిల్లాకు 0.25 టీఎంసీలు మాత్రమే వచ్చాయన్నారు. పరిశ్రమల ప్రోత్సాహకం కొరకు నెల 25వ తేదీన ఎంఎస్ఎమ్ఈ గ్రోత్ వర్క్ షాప్ సాయి గ్రాండ్ లో ఏర్పాటు చేశామని తెలిపారు. పామాయిల్ పంట 73.91 ఎకరాలలో సాగు ప్రారంభించామని, ఆర్థిక సంవత్సరంలోగా 550 ఎకరాలలో పంట సాగుకు ప్రణాళిక రూపొందించామన్నారు. తల్లికి వందనం పథకం కింద లబ్ధిదారులైన విద్యార్థులందరికీ నగదు విడుదలయ్యేలా అధికారుల చర్యలు తీసుకోవాలని శాసనమండలి డిప్యూటీ స్పీకర్ తూమాటి మాధవరావు అన్నారు. 1400 మందికి పెండింగ్ లో ఉండడంపై ఆయన ఆరా తీశారు. ఎలినినో ప్రభావం వల్ల విబిజి రామ్ జి పథకం కింద కరువు పనులు పెంచాలని శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత కోరారు. నిరుపేదలకు ఉపాధి అవకాశం మరింతగా పెంచి ఉపాధి చూపాలన్నారు. అలాగే జి రామ్ జి పథకాన్ని రైతులకు అనుసంధానించాలన్నారు.కరవు మండలాల గుర్తింపులో వేమూరు నియోజకవర్గాన్ని చేర్చాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు కోరారు. రైతులకు సాధారణంగా సరఫరా చేసే యూరియా అదనంగా ఒక బస్తా ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు వేసిన పంటలు కాపాడుకునేలా నీరు విడుదల చేయాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కోరారు. రైతులకు న్యాయం చేయాలని విన్నవించారు. విడుదలయ్యే నీరు జాగ్రత్తగా దిగువకు వెళ్లేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. చీరాలలో దెబ్బతిన్న ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య మంత్రిని కోరారు. ఏపీఎస్ఐడిసి కార్యాలయం ఒంగోలుకు తరలి వెళ్లిందని, చీరాలలో పర్యవేక్షణకు అధికారులను నియమించాలన్నారు. చేనేత పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. జి రాంజీ పథకం కింద అధికంగా నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు భూములు కేటాయించాలని, తద్వారా పరిశ్రమల అభివృద్ధి చెందుతాయని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. భూముల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వాసాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దు

**బాపట్ల :**




తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదం అంశంపై గతంలో చేసిన ఆరోపణలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని, కోట్లాది మంది హిందువుల విశ్వాసాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దురదృష్టకరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి విమర్శించారు. ఈ సందర్భంగా బాపట్ల పాత బస్టాండ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల లడ్డూ ప్రసాదానికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు కూటమి నాయకులు చేసిన ఆరోపణలు ఆధారరహితమైనవని తాము మొదటి నుంచే చెబుతున్నామని అన్నారు. అనంతరం వెలుగులోకి వచ్చిన పరిణామాలు కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. తిరుమల వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక క్షేత్రాన్ని రాజకీయ ఆరోపణల వేదికగా మార్చడం సరికాదు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే లడ్డూ వివాదాన్ని సృష్టించారని అప్పట్లో చెప్పాం. ఇప్పుడు ఆ ఆరోపణలే ప్రశ్నార్థకంగా మారాయి అని కోన రఘుపతి వ్యాఖ్యానించారు. పవిత్రమైన దేవస్థానాల పేరును రాజకీయ లబ్ధి కోసం వినియోగించడం ప్రజలు గమనిస్తున్నారని, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నిరాధార ప్రచారాలకు పాల్పడకుండా ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కూటమి ప్రభుత్వానికి సూచించారు. ప్రత్యేక పూజల్లో పట్టణ మండల అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, ఏడుకొండలు రెడ్డి లీల శ్రీనివాసరెడ్డి యల్లావుల ఏడుకొండలు యువజన నాయకులు చెంచయ్య, కోకి రాఘవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుల్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు నిర్వహించారు.

# వాయుగుండం రెడ్ అలెర్ట్

**విశాఖపట్నం .**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. రాబోయే 24 నుండి 48 గంటల్లో రాష్ట్రంలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, మెదక్, నల్గొండ, సూర్యాపేట, జనగామ, సిద్దిపేట సహా మొత్తం 17 జిల్లాలకు అధికారులు 'రెడ్ అలర్ట్' ప్రకటించారు. కొన్ని ప్రాంతాల్లో దాదాపు 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, వాగులు, వంకలు పొంగిపొర్లే సూచనలు ఉన్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



**ఆరెంజ్ అలర్ట్ హెచ్చరికలు మరియు ముందస్తు జాగ్రత్తలు**

మరోవైపు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేయగా, మిగిలిన జిల్లాల్లోనూ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదం ఉండటంతో స్థానిక యంత్రాంగం, విపత్తు నిర్వహణ బృందాలు ఇప్పటికే అప్రమత్తమయ్యాయి. అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని, విద్యుత్ స్తంభాలు, పొంగిపొర్లుతున్న వాగుల వద్దకు వెళ్లకూడదని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతులకు, వాహనదారులకు కూడా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారింది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతున్న ఈ వాయుగుండం రానున్న 24 గంటల్లో మరింత బలపడి డీప్ డిప్రెషన్‌గా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (×వీణ) తెలిపింది. సెప్టెంబర్ 23 రాత్రి నుంచి 24 తెల్లవారుజాము మధ్య విశాఖపట్నం--గోపాల్‌పూర్ మధ్య ఉత్తరాంధ్ర--దక్షిణ ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.వాయుగుండం తీరం వైపు కదులుతున్న కొద్దీ ఉత్తరాంధ్రపై దాని ప్రభావం పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. సెప్టెంబర్ 23, 24 తేదీల్లో కోస్తాంధ్రలో అత్యంత భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. సెప్టెంబర్ 25 వరకు కూడా వర్షాలు, గాలుల ప్రభావం కొనసాగవచ్చని అధికారులు సూచిస్తున్నారు.వాయుగుండం ప్రభావం తీర ప్రాంతాలకే పరిమితం కాకుండా లోతట్టు ప్రాంతాల్లోనూ కనిపించే అవకాశం ఉంది. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడం, రహదారులపై వరదనీరు ప్రవహించడం, కల్వర్టులు, చిన్న వాగులు పొంగిపొర్లడం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే తడిగా ఉన్న నేలల్లో మరింత వర్షం కురిస్తే వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రజలు స్థానిక అధికారుల సూచనలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.వాయుగుండం ప్రభావంతో తీర ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



**హైదరాబాద్ ప్రజావారధి**

హైదరాబాద్ నగరంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఆఫీసు సమయం ముగిసే వేళ పడిన ఈ వానతో నగరంలోని ప్రధాన ప్రాంతాలన్నీ ఒక్కసారిగా నీట మునిగాయి. అకస్మాత్తుగా వాతావరణం మారి కురిసిన ఈ వర్షంతో రోడ్లపై భారీగా నీరు చేరింది.

ఐటీ కారిడార్‌తో పాటు ప్రధాన మార్గాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్

భారీ వర్షం మరియు నీరు నిలవడం కారణంగా నగరంలోని పలు కీలక మార్గాల్లో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ముఖ్యంగా హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్ మరియు లింగంపల్లి ప్రాంతాలలో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు మరియు ప్రయాణికులు

పని ముగించుకుని ఇళ్లకు బయలుదేరిన ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు ఈ ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల తీవ్ర అష్టకష్టాలు పడ్డారు. గంటల తరబడి వాహనాల్లోనే నిలిచిపోవాల్సి వచ్చింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు మరియు వాహనాలను క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ పోలీసులు క్షేత్రస్థాయిలో తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# మోడీ అమెరికా పర్యటన

**వాషింగ్‌టన్**

ఈ ఏడాది డిసెంబర్ నెలలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యతించే ఛాన్స్ ఉంది. ఫ్లోరిడాలోని డొరల్ వేదికగా డిసెంబర్ 14, 15 తేదీల్లో జరిగే జీ20 దేశాధినేతల సదస్సులో ఆయన పాల్గొంటారని అత్యంత విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అమెరికా అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్ ఆతిథ్యమిస్తున్న ఈ ప్రతిష్టాత్మక సదస్సును, అమెరికా దాదాపు 2009 తర్వాత మళ్లీ ఇప్పుడు నిర్వహించడం విశేషం.ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడితో ముఖాముఖి ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది. మోదీకి ట్రంప్ నుంచి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని, వీరిద్దరి మధ్య మంచి వ్యక్తిగత మైత్రి ఉందని అమెరికా రాయబారి సెర్జియో గోర్ గతంలోనే స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఇదే వేదికగా భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాలతో కూడిన 'క్వాడ్' కూటమి నేతల ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించేందుకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన ముగిసిన వెంటనే ప్రధాని మోదీ కెనడాలో కూడా పర్యతించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కెనడా ప్రధాని మార్క్ కార్నీ నుంచి అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ ట్రిప్ ఉండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం భారత్ మరియు కెనడా దేశాల మధ్య సమగ్ర వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక చర్చలు సాగుతున్న తరుణంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.



అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది

జీ20 సదస్సులో ప్రధాని పాల్గొంటారనే విషయాలపై అమెరికా రాయబారి జూన్ నెలలోనే కొన్ని సంకేతాలు ఇచ్చారు. అయితే, దీనిపై భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సాధారణంగా విదేశీ పర్యటనల షెడ్యూల్ ఖరారైన తర్వాతే దౌత్యపరమైన ప్రకటనలు వెలువడుతుంటాయి. ఈ పర్యటన కనుక అధికారికంగా ఫిక్స్ అయితే, ఇండో-పసిఫిక్ వ్యూహాత్మక అంశాలు మరియు భారత్-యూఎస్ వాణిజ్య సంబంధాలు మరింత బలపడటానికి అవకాశం ఉంది.

# మూడు రోజులు బ్యాంకుల సమ్మె




**న్యూఢిల్లీ ప్రజావారధి**

కేంద్ర ప్రభుత్వంతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ జరిపిన చర్చలు ఫలించకపోవడంతో దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలపై తీవ్ర ప్రభావం పడనుంది. ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఈ నెల 28, 29 మరియు 30 తేదీలలో వరుసగా మూడు రోజుల పాటు బ్యాంకుల బంద్ యథావిధిగా కొనసాగుతుందని బ్యాంక్ యూనియన్ల ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ సమ్మెను విజయవంతం చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమ్మె కారణంగా నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, చెక్కుల క్లియరెన్స్ వంటి కీలక సేవలతో పాటు క్షేత్రస్థాయి బ్యాంకింగ్ లావాదేవీలన్నీ స్తంభించిపోయే ప్రమాదం ఉండటంతో సాధారణ ప్రజలతో పాటు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది.

**విఫలమైన చర్చలు.. 5 రోజుల**

**పనిదినాల డిమాండ్‌పై పట్టు!**

వారానికి 5 రోజుల పనిదినాలను అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పలు దీర్ఘకాలిక సమస్యలు, డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బ్యాంకింగ్ ఉద్యోగులు ఈ నిరసన బాట పట్టారు. ప్రభుత్వం మరియు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అధికారులతో నిర్వహించిన సమన్వయ చర్చల్లో సానుకూల నిర్ణయం రాకపోవడంతోనే బంద్ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి. సమ్మె సమయాల్లో డిజిటల్, యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, ఎటిఎమ్‌లలో నగదు కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ఖాతాదారులు ముందస్తుగా అవసరమైన నగదును సిద్ధం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పలు స్కూళ్లకు సెలవు

**అమరావతి**

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుపానుగా బలపడటంతో, ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల్లో ప్రభుత్వం విద్యాసంస్థలకు బుధవారం సెలవు ప్రకటించింది. మంత్రి నారా లోకేశ్ ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగాలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ తీవ్ర తుపాను నేడు రాత్రికి ఉత్తరాంధ్ర -- దక్షిణ ఒడిశా తీరాల మధ్య, విశాఖపట్నం గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ ప్రభావంతో అల్లూరి సీతారామరాజు (ఏఎస్ఆర్), పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాతావరణ శాఖ ఈ ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. బుధ, గురువారాల్లో ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని, ఆకస్మిక వరదలు సంభవించే ముప్పు ఉందని హెచ్చరించింది. తీరం వెంబడి గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని కఠిన ఆదేశాలు జారీ అయ్యాయి.

ప్రజలకు అధికారుల కీలక సూచనలు ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని, అందరూ సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు మొదలయ్యాయి. ఈ తుపాను ప్రభావం కోస్తా ఆంధ్ర మరియు రాయలసీమలోని కొన్ని ప్రాంతాలపై కూడా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

# ప్రజలే ప్రాణంగా ప్రజాసేవే పరమావధిగా...

**మొదటిపేజీ తరువాయి..** రాజన్న అనుచరులను కానీ తన అభిమానులను కానీ తమ్ముడా అనే పిలుపు లో వుండే ఆప్యాయత, తమ్ముడా అనే పిలుపులో ఉండే అనురాగం హైలెట్ అనే చెప్పాలి.ఒక రాజకీయ నాయకుడిని ప్రజలకు చేరువ చేసేది కేవలం రాజకీయ హోదా కాదు హృదయ పూర్వక పలకరింపు మాత్రమే, ఆ లక్షణం కామిరెడ్డి సొంతం. ఆత్మీయత తో కూడిన మాట కష్టకాలంలో తోడుగా నిలిచే మనస్సు ఈ లక్షణాలను కామిరెడ్డి రాజారెడ్డి లో దగ్గర నుంచి చూశారు అన్నది అక్షర సత్యం. తమ్ముడా అనే పిలుపుతో యువతకు దగ్గర అవుతూ వచ్చారు కామిరెడ్డి రాజారెడ్డి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరిని గౌరవం గా చూసే రాజన్న శైలి తమను ఆకట్టుకుంటుందిని ఆయన అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజన్న అంటే అభిమానం, రాజన్న అంటే అనురాగం, రాజన్న అంటే నమ్మకం రాజన్న మా నాయకుడు అనే భావన ప్రజల్లో బలంగా వుంది. ఈ పరిణామాలు ఆయన అభిమానులు హృదయాల్లో కామిరెడ్డి రాజారెడ్డికి ప్రత్యేక స్థానం ఆయన అనుచరులు చెబుతున్నారు.

**విలువలకు పెద్దపీట విశ్వనీయతకు ప్రాధాన్యత**

ప్రజా జీవితంలో నమ్మకం సంపాదించడం ఒక నిరంతరం ప్రక్రియ ఇచ్చిన మాటను గౌరవించడం ప్రజలతో నిజాయితీగా మెలాగడం కార్యకర్తలను ఆప్యాయంగా చూసుకోవడం వంటి విలువలకు ప్రాధాన్యత ఇచ్చే నాయకుడిగా రాజారెడ్డిని సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు, కామిరెడ్డి రాజారెడ్డి అభిమానులు, కామిరెడ్డి రాజారెడ్డి అనుచరులు అభివర్ణిస్తున్నారు. ప్రజలతో నిరంతర సంబంధాలను కొనసాగిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ తన రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునే దిశగా కామిరెడ్డి రాజారెడ్డి ముందుకు సాగుతూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. కామిరెడ్డి రాజారెడ్డి సూళ్లూరుపేట నియోజకవర్గంలో బలమైన నేత బలం కలిగిన నాయకుడు.

**నాయుడుపేట మున్సిపాలిటీ వైపు రాజన్న దృష్టి**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నాయుడుపేట మున్సిపాలిటీ రాజకీయ పరిణామాలపై కామిరెడ్డి రాజారెడ్డి దృష్టి సారిస్తున్నారనే చర్చ పట్టణంలో జరుగుతుంది. పట్టణ రాజకీయాల్లో కామిరెడ్డి రాజారెడ్డి పాత్ర భవిష్యత్ కార్యాచరణ పార్టీ శ్రేణులు తో సమన్వయం చేసుకుంటున్న అంశాలు ఆసక్తిని రెలుతున్నాయి. నాయుడుపేట పట్టణ ప్రజలు తో మరింత సన్నిహిత సంబంధాలను ఏర్పర్చుకోవడం స్థానిక సమస్యలను తెలుసుకోవడం కార్యకర్తలు తో కలసి ముందుకు సాగడం వంటి అంశాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుని, నాయుడుపేట పట్టణంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గా కామిరెడ్డి రాజారెడ్డి అయితే బాగుంటుందని నాయుడుపేట పట్టణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల అభిష్టం మేరకు కామిరెడ్డి రాజారెడ్డి పోటీ చేస్తారో లేదో కాలమే సమాధానం చెప్పాలి.

**రాజకీయ వ్యూహ రచనలో ప్రత్యేక ఆలోచన ధోరణి**

స్థానిక రాజకీయాల్లో స్థానిక పరిస్థితులను అర్థం చేసుకోవడం ,ప్రజల మనోభావాలను తెలుసుకోవడం, కార్యకర్తలతో సమన్వయం సాధించడం, భవిష్యత్ ప్రణాళికలను రూపొందించకోవడం, ముఖ్యమైన అంశాలు. ఈ దిశగా కామిరెడ్డి రాజారెడ్డి రాజకీయ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ. ముందుకు సాగుతున్నారని, ఆయన అభిమానులు కామిరెడ్డి అనుచరులు వ్యాఖ్యానిస్తున్నారు. సమయనుకులంగా నిర్ణయాలు తీసుకోవడం, సంబంధాలను బలోపేతం చేరుకోవడం వంటి అంశాలకు కామిరెడ్డి రాజారెడ్డి ప్రాధాన్యత ఇస్తారని నాయుడుపేట పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు.



**అభిమానుల ఆశలకు ప్రతిరూపం...... రాజన్న రాజకీయ ప్రస్థానం**

కామిరెడ్డి రాజారెడ్డి పట్ల అభిమానులు చూపిస్తున్న ఆప్యాయత,కామిరెడ్డి రాజారెడ్డికి కార్యకర్తలు ఇస్తున్న మద్దతు, ప్రజలతో కామిరెడ్డి రాజారెడ్డికి వున్న పరిచయాలు, కామిరెడ్డి రాజకీయ ప్రయాణంలో ప్రస్తావనియమైన అంశాలు గా నిలుస్తున్నాయి. నాయుడుపేట మున్సిపాలిటీ తో పాటు సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయాల్లో రాబోయే రోజుల్లో కామిరెడ్డి రాజారెడ్డి పాత్ర ఎలా రూపుదిద్దుకోనుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రజల ప్రేమాభిమానాలను తన బలంగా భావిస్తూ ఆత్మీయతను తన గుర్తింపు గా మలుచుకుంటూ విలువలను తన మార్గదర్శంగా స్వీకరించి ముందుకు సాగుతున్న కామిరెడ్డి రాజారెడ్డికి అభిమానులు ఆకాంక్ష ఒక్కటే-ప్రజలతో బంధం, కామిరెడ్డి రాజారెడ్డి మరింత బలపడాలి..... సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలి.....కామిరెడ్డి రాజారెడ్డి రాజకీయ ప్రస్థానం మరింత ముందుకు సాగాలి...

**రాజన్న అభిమానుల ఆత్మీయ అభివందనం**

ప్రజల మనసుల్లో చోటు సంపాదించుకోవలనే ఆకాంక్షతో తన అనుబంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతున్న కామిరెడ్డి రాజారెడ్డి రాజకీయ ప్రయాణం రాబోయే రోజుల్లో మరిన్ని పరిణామాలకు వేదిక కావాలని అభిమానులు రాజన్న అనుచరులు వైస్సార్సీపీ కార్యకర్తలు ,సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు..... రాజన్న...... మీ యొక్క ఆత్మీయతే మా బలం..... రాజన్న మీ యొక్క అనుబంధమే మా నమ్మకం..... రాజన్న ......ప్రజలతో మీ ప్రయాణం నిరంతరం ముందుకు సాగాలి....

మేమంతా నీ వెంటే ఉంటాం రాజన్న అంటూ వ్యాఖ్యమిస్తున్నారు సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు నాయుడుపేట మున్సిపాలిటీ ప్రజలు......జయహో రాజన్న....

## వెంకటాపూర్ గ్రామంలో దోమల నివారణకు స్ప్రే డబ్బా ఏర్పాటు

**కోరుట్ల :**

వెంకటాపూర్ గ్రామంలో దోమల నివారణతో పాటు పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు కొత్తగా స్ప్రే డబ్బాను ఏర్పాటు చేశారు. మంగళవారం ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో స్ప్రే డబ్బా ప్రారంభించారు. గ్రామంలో దోమల మందు, గడ్డి మందు పిచికారీ చేసేందుకు ఈ స్ప్రే డబ్బాను వినియోగించనున్నట్లు గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమల బెడదను నివారించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## చేయూత పింఛన్ దరఖాస్తుదారుల పరిశీలన

**కోరుట్ల :**

కోరుట్ల మండలంజ వెంకటాపూర్ గ్రామంలో చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపీడీవో రామకృష్ణ పరిశీలించారు. దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, అర్హతలను సంబంధిత అధికారులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ద్యాగ గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన పింఛన్ దరఖాస్తుదారులకు పారదర్శకంగా పరిశీలన నిర్వహించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## బాల గణేశ్‌కు ఘనంగా వీడ్కోలు

**జహీరాబాద్**

పట్టణంలోని శ్రీరామ్ వీధిలో బాల గణేశ్ నిమజ్జన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గత 14 ఏళ్లుగా వీధిలోని చిన్నారులు, మహిళల సహకారంతో గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. మహిళలు, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.

## రాజాజీనగర్‌లో మిన్నంటిన ఆధ్యాత్మిక శోభ

**వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు**

**కాలనీ వాసుల ఐకమత్యంతోనే వేడుకలు**

**విజయవంతమన్న కాలనీ డెవలప్మెంట్ అధ్యక్షుడు బారాజు కృష్ణ ప్రసాద్**

**వరంగల్ :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 52వ డివిజన్ పరిధిలోని రాజాజీనగర్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ వేడుకల సందర్భంగా కాలనీ మొత్తం భక్తిభావంతో,ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుందని కాలనీ డెవలప్‌మెంట్ ప్రెసిడెంట్ బారాజు కృష్ణ ప్రసాద్ తెలిపారు.రాజాజీనగర్ వరసిద్ధి వినాయక గజానన మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో కాలనీ వాసులతో కలిసి వినాయ కుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమ రెడ్డి,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 52వ డివిజన్ మాజీకా ర్పొరేటర్ చాడ స్వాతి రెడ్డి వినాయక మండపాన్ని వేరు వేరుగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.మహిళలచే భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు, దంపతులచే విశేష హోమ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపిస్తున్నారు.సాయంత్రం సమయాల్లో మహిళలచే కోలాటాలు,వివిధ రకాల సాంప్రదాయ ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు.పిల్లల్లో మేధోశక్తిని, సృజనాత్మకతను పెంపొందించే విధంగా ప్రత్యేక ఆటలు, విజ్ఞానదాయక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.దాతల ఉదార స్వభావంతో ప్రతిరోజూ భక్తులకు భారీ ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే, సాయంత్రం పూజలకు హాజరయ్యే భక్తులందరికీ ప్రత్యేక అల్పాహార సౌకర్యం కల్పిస్తున్నమని,కాలనీ వాసు లందరి స్ఫూర్తిదాయకమైన ఐకమత్యం, సహకారం వల్లే ఈ నవరాత్రి ఉత్సవాలు ఇంత ఘనంగా,విజయవంతంగా సాగుతున్నాయని గజానన మండలి ప్రతినిధులు కొనియాడారు.ఈ ఉత్సవాల నిర్వహణలో మండలి సభ్యులు చాడ జనార్ధన్ రెడ్డి, గోలి సురేందర్ రెడ్డి,అచ్చ జగదీశ్వర్, వడ్లకొండ రవీందర్, సాదుల బాలరాజు,సేంగూరి కృష్ణారెడ్డి, నారాయణ రెడ్డి,రాజేందర్ రెడ్డి, రాజే శ్వర్ రావు,సంజీవరావు, శ్రీనివాసరావు, శంకర్ రెడ్డి, రాయకంటి శ్రీనివాస్, జగ్గు నాయక్, రాజారామ్ తది తరులు క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఏర్పాట్లను పర్య వేక్షిస్తున్నట్లు కాలనీ అధ్యక్షుడు బారాజు కృష్ణ ప్రసాద్ తెలి పారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**-డ్రైవర్‌పై కేసు నమోదు**

**వేలేరు :**

అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను వేలేరు పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సురేష్ కుమార్ ఆదేశాల మేరకు ఇద్దరు కానిస్టేబుళ్లు పీచర గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి ఆపారు.ట్రాక్టర్ డ్రైవర్‌ను ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలను చూపించాల్సిందిగా పోలీసులు కోరగా, తన వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేవని వెల్లడైంది. దీంతో ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ట్రాక్టర్ డ్రైవర్ జనగామ జిల్లా చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పుట్టరాజు మల్లయ్య (42). వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ నంబర్ టీఎస్ 03 ఈటీఆర్ 3504గా పోలీసులు తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసినందుకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P,
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993